**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.20.12.2018.**

## ల్యాప్ టాప్‌లు దొంగతనాలకు పాల్పడిన మూడు కేసులలో నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.లు.534,658,691/2018 సెక్షన్ 379 411 ఐ.పి.సి.** కేసులలో నిందితుడైన చెన్నై, మహాలక్ష్మీ నగర్, కాచీపురంకు చెందిన వెంకట రామ శాస్త్రి రాజశేఖర్ అలియాస్ శేఖర్(60)పై ది.20.12.2018న 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

పై కేసులకు సంబంధించి నిందితుడు బస్సులలో రాత్రి సమయాలలో జర్నీలు చేస్తు ప్రయాణికులు నిద్రిస్తున్న వ్యక్తులను టార్‌గెట్ చేసుకుని వారు నిద్రలోకి వెళ్ళిన వెంటనే వారికి సంబంధించిన విలువైన లాప్ టాప్‌లను చాక చక్యంగా దొంగిలించి సాదారణ ప్రయాణికుని వలే అక్కడ నుండి ఉడాయించడం జరిగింది. ఈ క్రమంలో నిందితుడు విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు నేలాలకు పాల్పడంటం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన దొంగతనంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్ కేసులు నమోదు చేసి దర్యాప్తు నమిత్తం సిసిఎస్ పోలీస్ వారికి పంపగా సిసిఎస్ ఎస్.ఐ శ్రీ కె.శ్రీనివాస్ గారు దర్యాప్తులో భాగంగా నిందితుడైన చెన్నై, మహాలక్ష్మీ నగర్, కాచీపురంకు చెందిన వెంకట రామ శాస్త్రి రాజశేఖర్ అలియాస్ శేఖర్(60)ను ది.08.11.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా చెన్నై, మహాలక్ష్మీ నగర్, కాచీపురంకు చెందిన వెంకట రామ శాస్త్రి రాజశేఖర్ అలియాస్ శేఖర్(60) కోర్టులో నేరం ఒప్పుకున్నందున 2వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు, ఈ రోజు అనగా ది.20.12.2018న నిందితునకు మూడు నెలలు జైలు శిక్ష మరియు రూ.200 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---